ఘనంగా మహిళా దినోత్సవం



గుడివాడ కోర్టు ప్రాంగణంలో మహిళా న్యాయమూర్తులు, న్యాయవాదులు

గుడివాడటౌన్: గుడివాడ, పామర్రు, కైకలూరు నియోజకవర్గాల వ్యాప్తంగా మహిళా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గుడివాడ కోర్టు ప్రాంగణంలో మహిళా న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొని మహిళా దినోత్సవాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎ.పూర్ణిమ, జూనియర్ సివిల్ జడ్జి పి.గాయత్రి, మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి కె.నాగలక్ష్మి, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు. స్థానిక ఏఎన్నార్ కళాశాలలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.అంకిత ఉమెన్ ఎంపవరింగ్ - ఎంపవరింగ్ సొసైటీ అనే అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డెవలప్‌మెంట్ సెంటర్ చైర్‌పర్సన్ కె.సుభాషిణి, ప్రిన్సిపాల్ పీజీఎస్ కుమార్, లైబ్రేరియన్ బీఎస్ఎస్ పద్మజ, మహిళా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎస్టీయూ కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గుడివాడ సబ్ డివిజన్ ఖజానా శాఖ కార్యాలయం మహిళా ఉద్యోగులు సుచరిత, సబితలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ గుడివాడ, గుడివాడ రూరల్, నందివాడ మండల అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో..

కైకలూరు: సమాజంలో మహిళా శక్తి ఎంతో గొప్పదని కైకలూరు టౌన్ సీఐ ఆకుల రఘు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక స్టేషన్‌లో 14 మంది మహిళా పోలీసు సిబ్బందికి నూతన వస్త్రాలు, పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. లింగబేధం లేకుండా మహిళలకు సమాన హక్కులు కల్పించాలనే సదుద్దేశంతో 1975 నుంచి ఐక్యరాజ్య సమితి ఏటా మార్చి 8న ప్రపంచ వ్యాప్తంగా మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు. కైకలూరు టౌన్ ఎస్ఐ ఎంఆర్‌కే రాజు, ఏఎస్ఐ ఐ.మల్లికార్జున్, సిబ్బంది పాల్గొన్నారు.

సొసైటీల ఉద్యోగినులకు సత్కారం

మండవల్లి: స్థానిక డీసీసీబీ శాఖలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం వివిధ సొసైటీలకు చెందిన ఉద్యోగినులను ఘనంగా సత్కరించారు. బ్రాంచ్ మేనేజర్ రాజులపాటి సత్యనారాయణ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. బ్రాంచ్ సూపర్‌వైజర్ ఉండవల్లి సాయికృష్ణ, బ్యాంక్ సిబ్బంది, వినియోగదారులు, సహకార సంఘాల కార్యదర్శులు పాల్గొన్నారు.



మండవల్లి కేడీసీసీ బ్యాంక్‌లో..

అపజయాలే విజయానికి మెట్లు

గుడ్లవల్లేరు: విద్యార్థులు తమ అపజయాలనే విజయానికి మెట్లుగా చేసుకుని బంగారు భవిష్యత్తుకు బాటను వేసుకోవాలని గుడివాడ ఏరియా ప్రభుత్వాస్పత్రి వైద్యాధికారి డాక్టర్ చింతపల్లి సుగుణావతి పిలుపునిచ్చారు. గుడ్లవల్లేరు వీవీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా స్యూటికల్ సైన్సెస్ కళాశాలలో గురువారం నిర్వహించిన మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్య అతిథిగా విచ్చేసిన సుగుణావతితో పాటు మహిళా అధ్యాపకులకు సన్మానం చేశారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. గుడ్లవల్లేరులో యూటీఎఫ్‌కు చెందిన మహిళా ఉపాధ్యాయులను ఆ సంఘ నేతలు సన్మానించారు.



కైకలూరులో మాట్లాడుతున్న జడ్జి లక్ష్మి



సుగుణావతిని సన్మానిస్తున్న కాలేజీ యాజమాన్యం

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కైకలూరు: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సీనియర్ సివిల్ కోర్టు జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ చైర్‌పర్సన్ వీవీఎస్‌వీ లక్ష్మి తెలిపారు. స్థానిక వెలుగు ప్రాజెక్ట్ కార్యాలయంలో మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాడెం వీర వెంకట సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ బందెల లక్ష్మణరావు, జాయింట్ సెక్రటరీ చావలి శంకర శాస్త్రి, న్యాయవాది వరదా శ్యామ్, ఏపీఎం సత్యనారాయణ, ఎమ్మెల్సీ కో ఆర్డినేటర్ దుర్గభవాని, వెలుగు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభివృద్ధికి వైఎస్సార్ కృషి నిరూపమానం

ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)



గుడ్లవల్లేరులో వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడ్లవల్లేరు: ప్రజలను అభివృద్ధి చేసేందుకు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి తన పాలనలో చేసిన కృషి నిరూపమానమని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. గుడ్లవల్లేరులో వైఎస్సార్ బ్రిడ్జిపై తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన 12 అడుగుల రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ప్రతి పనిలోనూ ప్రజా శ్రేయస్సుతో పాటు ప్రతి పథకంలో ప్రజా సంక్షేమాన్నే ప్రథమ ధ్యేయంగా మహానేత ముందుకు సాగారన్నారు. అభివృద్ధి, సంక్షేమం గురించి చెప్పాలంటే రాజన్న పాలనకు ముందు... తర్వాత అని చెప్పటంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవం వైఎస్సార్ అన్నారు. వెనుకబడిన వర్గాల సమూహాల ఉద్ధరణ కోసం ఆయన ఎనలేని కృషి చేశారన్నారు.

నవరత్న పథకాల అమలు

పరోపకారం, సేవా గుణం ఆయన్ను విశిష్ట మూర్తిగా నిలబెట్టిందని ఎమ్మెల్యే నాని చెప్పారు. ఆ మహానేత ఆశీస్సులతో 2019 ఎన్నికల్లో ఆయన వారసుడిగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారాన్ని చేపట్టారన్నారు. రాజన్న రాజ్యం నిర్మిస్తానని ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చే దిశగా సీఎం వైఎస్ జగన్ ప్రతిష్టాత్మకమైన నవరత్న పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, కేడీసీసీ డైరెక్టర్ పడమటి సుజాత, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శాయన రవి, పార్టీ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, పార్టీ మండల బూత్ కమిటీల కన్వీనర్ కోటప్రోలు నాగు, ఎంపీటీసీలు మండా దిలీప్‌కుమార్, ముక్కు సోమేశ్వరరావు, సర్పంచులు గోసాల జ్యోతి, వీర్నాల లక్ష్మణరావు, కాలిశెట్టి అర్జునరావు, పార్టీ నాయకులు నిమ్మగడ్డ కుటుంబరావు, పెనుమాల రంగారావు, మహారెడ్డి మురళీ, బలుసు జితేంద్ర, పిన్నమనేని రాఘవేంద్రరావు, అల్లూరి ఆంజనేయులు, గుదే రవి, కొమ్మనబోయిన రవి, కనుమూరి రామిరెడ్డి, కొనాల లూథర్ తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి

తోట్లవల్లూరు: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ఐలూరులో గల శ్రీగంగాపార్వతీ సమేత రామేశ్వరస్వామి ఆలయం, తోట్లవల్లూరులోని శ్రీభ్రమరాంబ చెన్నమల్లికార్జునస్వామి ఆలయాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆయా గ్రామాల్లో కృష్ణానది పుష్కరఘాట్ల వద్ద పంచాయతీ అధికారులు భక్తుల కోసం జల్లుస్నానాలను ఏర్పాటు చేశారు. షామియానాలు, దుస్తులు మార్చుకునేందుకు వసతి, పిండ ప్రదానాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తాగునీటి వసతి కల్పించటంతో పాటు పారిశుద్ధ్య పనులు చురుగ్గా నిర్వహిస్తున్నారు. రామేశ్వరస్వామి, చెన్నమల్లికార్జునస్వామి ఆలయాల్లో ఇప్పటికే శివరాత్రి ఉత్సవాలు వేడుకగా సాగుతున్నాయి. ఐలూరులో 100 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ విశ్వనాథ్ చెప్పారు.



తోట్లవల్లూరులో జల్లుస్నానాలను పరిశీలిస్తున్న కార్యదర్శి పుష్పనాథం

క్లుప్తంగా

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ



గుడివాడటౌన్: అమృత్ భారత్ రైల్వేస్టేషన్ పథకం అమలులో భాగంగా గుడివాడ రైల్వేస్టేషన్‌లో వికాస్ భారత్ - వికాస్ రైల్వే 2047 అనే అంశంపై ఇటీవల జరిగిన వ్యాసరచన పోటీల్లో తమ విద్యార్థులు పతకాలు సాధించారని పాఠశాల డైరెక్టర్ ఎస్.శివశంకర్ గురువారం తెలిపారు. విద్యార్థులు వి.సాయిస్నేహ మొదటి బహుమతి, సయ్యద్ వసియా ద్వితీయ, సాయి అపూర్వ తృతీయ బహుమతి సాధించారన్నారు. విద్యార్థులను అభినందించారు.

కరాటే పోటీల్లో సత్తా



గుడివాడటౌన్: నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ - 2024 పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి పతకాలు సాధించారని గౌతమ్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ పి.లక్ష్మీప్రసాద్ తెలిపారు. మార్చి 3న పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో జరిగిన ఈ పోటీల్లో వివిధ స్థాయిల్లో బాలికల వ్యక్తిగత కటా విభాగంలో కె.దేవిప్రియ ప్రథమ, సీహెచ్.భవగ్య, జె.త్రిషిక ద్వితీయ, తృతీయ స్థానాలు, బాలుర వ్యక్తిగత కటా విభాగంలో బీహెచ్.భగవత్ వర్మ, కె.దీపక్ కృష్ణసాయి, బి.జస్వంత్ తొలి మూడు స్థానాలు సాధించారన్నారు. కోచ్ ఎస్.వెంకటేశ్వరరావును, విజేతలను, ప్రిన్సిపాల్స్ సత్యారామ్, జ్యోతి, జబ్రీనాలు అభినందించారు.

మాజీ కౌన్సిలర్ మాతృమూర్తికి నివాళులు



గుడివాడటౌన్: మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వెంపల హైమావతి మాతృమూర్తి శంభంగి జయలక్ష్మికి గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు నివాళులర్పించారు. ఆఫీసర్స్ క్లబ్‌లో జరిగిన సంస్మరణ కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొని నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి ఓదార్పు కలగాలని భగవంతుని కోరుకుంటున్నానన్నారు. నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, వెంపల అప్పారావు, శంభంగి సతీష్, సింగిరెడ్డి గగారిన్, పాలేటి చంటి, గంటా ఆనంద్, వి.శ్రీనివాసరావు, శేషగిరిరావు, పాలడుగు రామ్‌ప్రసాద్, కె.ఆంజనేయ ప్రసాద్, మూడెడ్ల ఉమ, జి.సురేష్, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం

పమిడిముక్కల: పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీటీసీ మేరుగ లక్ష్మి కొనియాడారు. మంటాడ సచివాలయంలో గురువారం అర్హులైన 244 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను ఆమె అందజేశారు. లబ్ధిదారులంతా పక్కా ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్.వీరమ్మ, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, వీఆర్వో గుమ్మడి వెంకట స్వామి, పార్టీ నాయకులు యేనుగ మస్తాన్‌రావు, ధూళిపూడి వీరకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలి



పెద్దింట్లమ్మ జాతర ఆహ్వాన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు

ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు కోరారు. కైకలూరు 5వ సచివాలయం పరిధిలోని ఏలూరు రోడ్డు వద్ద గుడ్ మార్నింగ్ కైకలూరు 7వ రోజు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో మాకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందుతున్నాయని మహిళలు తెలిపారు. ఎమ్మెల్యే డీఎన్నార్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఎంపీపీ అడవి కృష్ణ, నాయకులు బలరామరాజు, జంపన కొండరాజు, షేక్ రఫీ, పాము రవికుమార్, జయమంగళ కాసులు, తలారి అన్నిబాబు, బూరుబోయిన్ మోహనరావు, సోమచారి, లాజరు, కన్నా రమేష్, రవిరాజు, రాగాల వెంకటేశ్వరరావు, అయ్యప్ప, గాలిబ్‌బాబు, ఏసుబాబు, అంజి పాల్గొన్నారు.

ఆహ్వాన పుస్తకం ఆవిష్కరణ

ఈ నెల 11 నుంచి 24 తేదీ వరకు జరిగే కొల్లేటికోట పెద్దింట్లమ్మ జాతర(తీర్థం) ఆహ్వాన పుస్తకాన్ని గుడ్ మార్నింగ్ కైకలూరు కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్ ఆవిష్కరించారు. జాతరను విజయవంతంగా పూర్తి చేయాలని చెప్పారు. ఆలయ ఈఓ కేవీ గోపాలరావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను ఆశీర్వదించాలి

మండవల్లి: గ్రామగ్రామాన మౌలిక వసతులు కల్పిస్తూ, గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డీఎన్నార్ కోరారు. మండలంలోని మూడుతాళ్లపాడులో రూ.57 లక్షల 72 వేల నిధులతో మంజూరైన జలజీవన్ మిషన్ రక్షిత మంచినీటి పథకానికి గురువారం శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్(రాము), మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, వైస్ ఎంపీపీ అగస్తీ ఆదివిష్ణు, సర్పంచ్ ముత్యాల రాజసులోచన, మోహన్‌రాజు, ముంగర మల్లికార్జునరావు, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు, సర్పంచ్ నాగదాసి థామస్, మెండా సురేష్, గుడివాడ తమ్మిస్వామి, చేబ్రోలు మసీలా, పీఏసీఎస్ అధ్యక్షుడు గుడివాడ సత్యవరప్రసాద్, మాజీ అధ్యక్షుడు బి.గోకర్ణయాదవ్, జల్లిశౌరి పాల్గొన్నారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలు



గుడివాడటౌన్: నియోజకవర్గ ప్రజానీకానికి గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. మహాశివరాత్రి పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని వారు చేసే ఉపవాస దీక్షలతో సుఖ సంతోషాలతో ఉండాలని తాను ఆకాంక్షిస్తున్నానన్నారు. మహాశివుని అనుగ్రహంతో రాష్ట్ర ప్రభుత్వ పాలన, సంక్షేమ పథకాలతో ప్రజలు అభివృద్ధి చెందాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చెయ్యాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు.

జగనన్న పాలనలో మహిళలకు పెద్దపీట



గుడ్లవల్లేరులో చెక్కు పంపిణీ చేస్తున్న శశిభూషణ్

గుడ్లవల్లేరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ అన్నారు. గుడ్లవల్లేరులో గురువారం వైఎస్సార్ చేయూత నాల్గవ విడత సంబరాల్లో మహిళలకు ఆయన చేతుల మీదుగా చెక్కుల పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొడాలి సురేష్, కేడీసీసీ డైరెక్టర్ పడమటి సుజాత, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శాయన రవి, పార్టీ నాయకులు నిమ్మగడ్డ కుటుంబరావు, పెనుమాల రంగారావు, మహారెడ్డి మురళీ, బలుసు జితేంద్ర, పిన్నమనేని రాఘవేంద్రరావు, అల్లూరి ఆంజనేయులు, గుదే రవి, కొమ్మనబోయిన రవి, కనుమూరి రామిరెడ్డి, కొనాల లూథర్ పాల్గొన్నారు.

ఆలయానికి వాటర్ కూలర్ అందజేత



వాటర్ కూలర్‌ను బహూకరిస్తున్న బ్యాంకు మేనేజర్ బాలకిషోర్

తోట్లవల్లూరు: తోట్లవల్లూరులోని శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయానికి స్థానిక యూకో బ్యాంకు వాటర్‌కూలర్‌ను బహూకరించింది. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా భక్తుల సౌకర్యార్థం ఆలయానికి వాటర్ కూలర్ బహూకరించినట్లు బ్యాంకు మేనేజర్ బాలకిషోర్ తెలిపారు. ఆలయ ఈఓ హరి దుర్గా నాగేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, అర్చకుడు విజయకుమార్ ఆచార్యులు పాల్గొన్నారు.

మంటాడలో న్యాయ విజ్ఞాన సదస్సు



మాట్లాడుతున్న జడ్జి శ్రీహరి

పమిడిముక్కల: మంటాడ సచివాలయంలో గురువారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉయ్యూరు జూనియర్ సివిల్ కోర్టు ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సివిల్ కోర్టు జడ్జి కె.శ్రీహరి మాట్లాడుతూ.. మహిళల హక్కులకు ఆటంకం కలిగితే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. రాజ్యాంగపరమైన హక్కుల ఉల్లంఘన జరిగితే హైకోర్టును ఆశ్రయించాలని సూచించారు. న్యాయవాదిని పెట్టుకొనే స్తోమత లేనివారు జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థను సంప్రదిస్తే న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరమ్మ, కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలి



మాట్లాడుతున్న దేవు నరసింహారావు

గుడివాడటౌన్: విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలని విజయవాడ స్పెషల్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ దేవు నరసింహారావు అన్నారు. స్థానిక కమ్మ సత్రంలో విద్యాలయ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ 17వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో సైతం విద్యాలయ విద్యార్థులు బహుమతులు సాధిస్తున్నారన్నారు. పోటీ తత్వాన్ని అలవర్చుకుని విజ్ఞానాన్ని సాధించడంలో విద్యార్థులు ముందంజలో ఉన్నారన్నారు. 2023 నవంబర్‌లో జరిగిన అంతర్జాతీయ ఫిలాటిలా ఎక్స్‌పోలో విద్యాలయ వెండిపతకం సాధించడం అభినందనీయమని కొనియాడారు. విద్యాలయ డైరెక్టర్ బొప్పన వెంకట విజయ భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ప్రభావతిని సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి

పామర్రు: ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పర్యావరణ పరిరక్షణను అందరూ బాధ్యతగా తీసుకోవాలని ఏపీఎస్‌జీసీ రాష్ట్ర పర్యవేక్షణ కో ఆర్డినేటర్ జి.ప్రభావతి పేర్కొన్నారు. స్థానిక యలమర్రు రోడ్డులోని ఏఎస్ఎం హైస్కూల్‌ను బృందం సభ్యులతో గురువారం సందర్శించారు. విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ కోర్ అనే అంశంపై అవగాహన కల్పించారు. కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలను పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఏఎస్ఎం హైస్కూల్ ప్రిన్సిపాల్ ఏ పూర్ణచంద్రారెడ్డి, జిల్లా పర్యావరణ కో ఆర్డినేటర్ కె.అన్నపూర్ణ, పామర్రు ఎంఈఓ - 2 పద్మవాణి, ఏఎస్ఎం స్కూల్ అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేను సిద్ధం.. మా బూత్ సిద్ధం



కైకలూరు ఇస్లాంపేటలో కిట్ అందజేస్తున్న ఎంపీపీ అడవి కృష్ణ

కైకలూరు: నేను సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమానికి ఉత్సాహంగా అందరూ ముందుకు వస్తున్నారని ఎంపీపీ అడవి కృష్ణ చెప్పారు. కైకలూరు ఇస్లాంపేటలో నేను సిద్ధం.. మా బూత్ సిద్ధంలో భాగంగా ఎంపిక చేసిన బూత్ సభ్యులకు కిట్‌లను ఎంపీపీ గురువారం పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే డీఎన్నార్ ఆదేశాల మేరకు బూత్ సభ్యులకు కిట్‌లను అందిస్తున్నామన్నారు. వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, ఏలూరు జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ రఫీ, నాయకులు ఆసిఫ్ పాషా, ఆసానిఖాన్ పాల్గొన్నారు.

కృష్ణా కరకట్టపై ట్రాఫిక్ మళ్లింపు

తోట్లవల్లూరు: ఐలూరులో మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కృష్ణా కరకట్టపై ట్రాఫిక్ మళ్లిస్తున్నట్లు తోట్లవల్లూరు ఎస్ఐ పి.విశ్వనాథ్ గురువారం రాత్రి తెలిపారు. శుక్రవారం వేకువజాము నుంచి సాయంత్రం 5 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయన్నారు. విజయవాడ నుంచి అవనిగడ్డ వైపు వెళ్లే వాహనాలు తోట్లవల్లూరు, ఉయ్యూరు, మంటాడ మీదుగా వెళ్లాలన్నారు. అవనిగడ్డ వైపు నుంచి వచ్చే వాహనాలు పమిడిముక్కల మండలం లంకపల్లి, కృష్ణాపురం, మంటాడ మీదుగా వెళ్లాలని ఎస్ఐ విశ్వనాథ్ చెప్పారు.

టెండరు నోటీసు

శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం

శింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్, ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా.

ఈ క్రింది వివరించిన ఐటములకు ది. 20-03-2024 బుధవారం ఉదయం 11-00 గంటల నుండి శ్రీ స్వామివారి దేవస్థానం వద్ద శ్రీ సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి మరియు డిపార్టుమెంటు అధికారుల సమక్షంలో బహిరంగ వేలం పెట్టబడును

వ. నెం.	వేలంపాట వివరములు	కాల పరిమితి	ప్రథమ ధరావత్తు	సాల్వెన్సీ
1.	శ్రీ స్వామివారి దేవస్థానమునకు అన్నదానము, సరుకులు మరియు లడ్డు, పులిహోర తయారీకి దినవర్తములు (కిరాణా సరుకులు, పూజా ద్రవ్యములు, శానిటరీ సామాగ్రి సప్లై చేయుట	ది. 01-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ. 50,000	4 లక్షలు
2.	తలనీలాలు ప్రోగుల చేసుకొనే లైసెన్సు హక్కు	ది. 01-05-2024 నుండి 30-04-2025 వరకు	రూ. 50,000	4 లక్షలు
3.	ఎ షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు నెం. 1, 20.2x11 అడుగులు (షాపు పైభాగం స్లాబ్) నెల ఒక్కింటికి అద్దె హక్కు	షాపు స్వాధీనము చేసినప్పటి నుండి 3 సంవత్సరములు	రూ. 10,000	-
4.	ఎ షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు నెం. 2, 20.2x11 అడుగులు (షాపు పైభాగం స్లాబ్) నెల ఒక్కింటికి అద్దె హక్కు	షాపు స్వాధీనము చేసినప్పటి నుండి 3 సంవత్సరములు	రూ. 10,000	-
5.	బి షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు నెం. 6, 13.3x8 అడుగులు (షాపు పైభాగం రేకు) నెల ఒక్కింటికి అద్దె హక్కు	షాపు స్వాధీనము చేసినప్పటి నుండి 3 సంవత్సరములు	రూ. 10,000	-
6.	బి షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు నెం. 7, 9.2x7.2 అడుగులు (షాపు పైభాగం రేకు) నెల ఒక్కింటికి అద్దె హక్కు	షాపు స్వాధీనము చేసినప్పటి నుండి 3 సంవత్సరములు	రూ. 10,000	-
7.	బి షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు నెం. 14, 9.2x7అడుగులు (షాపు పైభాగం రేకు) నెల ఒక్కింటికి అద్దె హక్కు	షాపు స్వాధీనము చేసినప్పటి నుండి 3 సంవత్సరములు	రూ. 10,000	-
8.	సి షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు నెం. 2, 15x9 అడుగులు (షాపు పైభాగం రేకు) నెల ఒక్కింటికి అద్దె హక్కు	షాపు స్వాధీనము చేసినప్పటి నుండి 3 సంవత్సరములు	రూ. 10,000	-
9.	సి షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు నెం. 3, 15x9 అడుగులు (షాపు పైభాగం రేకు) నెల ఒక్కింటికి అద్దె హక్కు	షాపు స్వాధీనము చేసినప్పటి నుండి 3 సంవత్సరములు	రూ. 10,000	-
10.	భక్తులచే సమర్పించబడిన ధాన్యం (క్వింటాలు 1 కి రేటు)	దేవస్థానం గొడౌన్	రూ. 25,000	-
11.	భక్తులచే సమర్పించబడిన ధాన్యం (క్వింటాలు 1 కి రేటు)	దేవస్థానం గొడౌన్	రూ. 25,000	-

పాట ముఖ్య షరతులు : 1) ఈ బహిరంగ వేలంపాట హిందూ దేవదాయ ధర్మదాయ శాఖ చట్టం 30/87 అనుసరించి పై అధికారుల ఆమోదపు ఉత్తర్వులకు లోబడి జరుపబడును. హిందువులు మాత్రమే పాటలో పాల్గొనవలెను. 2) పాటదారులు పాటకు ముందు తగిన ఆస్తి హామీపత్రము, ఆధార్ కార్డు నకలు, పాన్‌కార్డు నకలు, రెండు పాస్‌పోర్టు ఫోటోలు కార్యనిర్వహణాధికారి వారికి సమర్పించి ప్రథమ ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలెను. హెచ్చుపాటదారుని ధరావత్తు తప్ప మిగిలిన వారి ధరావత్తులు వాపసు చేయబడును. 3) పాట అయిన వెంటనే హెచ్చుపాటదారుడు 6 నెలల అద్దె అడ్వాన్సుగా చెల్లించి షాపులో ప్రవేశించు నిర్ణయము. సదరు సొమ్ము చివర 6 నెలల్లో ముదరా చూసుకొనబడును. ఇట్టి సొమ్ముకు వడ్డీ ఇవ్వబడదు. 4) ఇతర వివరములకు దేవస్థానం కార్యాలయ పనివేయువేళలలో అడిగి తెలుసుకొనవచ్చును.

శింగరాయపాలెం, చేవూరుపాలెం సెంటర్,
ది. 07-06-2024

సం/- శ్రీమతి నేల సంధ్య M.A., M.A.,
సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి